01ATP28F_01ATP28F.qxd 28-12-2025 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 29 డిసెంబర్ 2025 పేజీలు : 04

ప్రజాస్వామ్య పద్ధతిలోనే అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్ట వేస్తాం

- అధికార పార్టీ భూ కబ్జాలు, దౌర్జన్యాలపై పోలీసులు చర్యలు తీసుకోరా - టీడీపీ వారికి ఒక న్యాయం ప్రతిపక్షాలకు ఒక న్యాయమా

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి - వైసిపిలో చేరిన టీడీపీ సీనియర్ నేత ముక్తియార్

వైసిపిలోకి ముక్తియార్‌ను ఆహ్వానిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు

అనంతపురం సిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త

అధికార పార్టీ నేతలు చేస్తున్న ఆగడాలకు ప్రజాస్వామ్య పద్ధతిలోనే అడ్డుకట్ట వేస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అర్బన్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో టిడిపి సీనియర్ మైనార్టీ నేత, ఆ పార్టీ నాగర కార్యదర్శి ముక్తియార్ ఆదివారం వైసిపిజిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైసిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి పార్టీకండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అభివృద్ధి పనులు చేపట్టకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. హామీలను ప్రశ్నించినా,కాంక్షించిన ప్రజలపై పోలీసులను, అధికారులను అడ్డుపెట్టుకుని వారిని వేదిస్తూ అక్రమకేసులు పెడుతూ వేదింపులకు గురిచేస్తూ వేదిస్తున్నారన్నారు. కూటమిపాలన పట్ల అన్ని వర్గాల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. టీడీపీ సీనియర్ నేతముక్తి వంటి నేతలు బయటికి వస్తుండటమే ఇందుకు నిదర్శనం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనపడుతుందన్న భయంతో ముందస్తుగా వైసిపినేతలపై అక్రమ కేసులు బనాయించి వారిని భయపట్టే పనిచేస్తోందని ఆయన విమర్శించారు. ఇటీవల వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా హాజరు కావడమేకాకుండా వైసిపిశ్రేణులు భారీఎత్తున జన్మదిన వేడుకలను విజయవంతం చేయడంతో ఓరవలేని టిడిపినేతలు పోలీసులను అడ్డం పెట్టుకుని వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రధానంగా జిల్లాలో వైఎస్.జగన్‌జన్మదినం సందర్భంగాపొట్టేల్లు కొట్టారని వైసిపినేతలపై అక్రమకేసులు బనాయించారని మరి గతంలో హిందూపురంలో బాల కృష్ణ ప్లెక్సీలకు పొట్టేళ్ల తలలు హారాలుగా వేలాడ దీసినా ఎందుకు వారిపై చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి ఒకన్యాయమా అనిప్రశ్నించారు. అదే విధంగా అనంతపురం నగరంలో తమాస్తులు ఆక్రమిస్తున్నారని, డాక్యుమెంట్లతో సహా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదుచేయగా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. నగరంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదని, తెలుగుదేశంపార్టీ నేతలు ఆస్తులను కాజేస్తున్నారని, ఆ పార్టీ నేతలు బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయినప్పటికీ పోలీసులు టీడీపీనేతలకే వత్తాసుగా పని చేస్తున్నారని ఆయన విమర్శించారు. అనంతరంలో అధికారపార్టీ నేతలు చేస్తున్నఅరాచకాలు రోజుకొకటి బయటికి వస్తుండటంతో వాటిని డైవర్ట్ చేయడంలో భాగంగానే గుల్జారుపేట ఘటటనుసాకుగా చూపి వైసిపినేతలను అరెస్టు చేశారన్నారు. అక్రమ అరెస్టులు ప్రశ్నించేందుకు పోలీసు స్టేషన్‌కు వెళ్లిన వైసిపి నేతలపై ఒక సిఐ తన స్థాయికి దిగజారి నోటికి వచ్చిన భాషలో మాట్లాడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పోలీసులకు అధికారపార్టీ నేతలకు తాము భయపడమని, ఎక్కడ అన్యాయంజరిగినా ప్రశ్నిస్తామని ఆయన ప్రశ్నించారు. అధికారం అడ్డుపెట్టుకుని కేసులుపెడతామంటే కుదరదని, అన్నింటిని చట్టపరంగానే ఎదుర్కొంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీనేతలు పాల్గొన్నారు.

యాదవులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

- రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు - యాదవులు రాజకీయంగా రాణించాలి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు , మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనాభాలో దాదాపు 25 శాతం కలిగిన యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు సముశిత స్థానం కల్పించాలని అ ఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాగా వెంకటరావు యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి సాయి ఆరామంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన అఖిలభారత యాదవ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు యాదవ్ జిల్లా నలుమూలలనుంచి వేలాదిగా తరలివచ్చిన యాదవులనుఉద్దేశించి మాట్లాడుతూ, జనాభా ప్రాతిపదికన యాదవులకు రాజ్యాధికారం కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో శ్రీకృష్ణ మందిరానికి, యాదవ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. అన్ని పార్టీల నుంచి యాదవులు రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టి లతోపాటు బీసీలలోని అనేక కులాలను కలుపుకొని యాదవులు రాజకీయంగా అభివృద్ధి అభివృద్ధి చెందాలన్నారు. గ్రామాలలో 3,4, శాతం ఉన్న కులాల వారు పదవులు పొందుతున్నారే కానీ బీసీలలో అత్యధిక జనాభా గల యాదవులు రాజకీయంగా ఎందుకు అభివృద్ధి సాధించలేకపోతున్నారన్నారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో యాదవులకు రాజకీయంగా ఎటువంటి స్థానం లభించలేదని, తర్వాత వచ్చిన ప్రాంతీయ పార్టీలు నేడు కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి పార్టీ యాదవులకు రాజకీయంగా కాస్త అవకాశాలు కల్పించాయన్నారు. రాష్ట్రంలో దాదాపు 70లక్షలమంది యాదవులుఉన్నారని, జనాభా ప్రాతిపదికన 25 అసెంబ్లీ స్థానాలు, నాలుగు పార్లమెంట్ యాదవులకు రావాల్సి ఉందన్నారు. యాదవులను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని రాజ్యాధికారం కల్పించడంలో విఫలం అవుతున్నారన్నారు. కేంద్రంలో యాదవులకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి శ్రీకృష్ణ మందిరాలు నిర్మాణం చేయడానికి సహకరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాసి ప్రాతిపదికన యాదవులకు తగిన సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి మాట్లాడుతూ, ఈ సమావేశం ఏ రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదని, యాదవ కులం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎదగడానికి కృషి చేయాలని ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాదవ కుల అభివృద్ధికి జాతీయ యాదవ సంఘం ఉపాధ్యక్షులు అన్న రామచంద్ర యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, శ్రీకృష్ణ, బలరాములుగా పనిచేస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి మండలం నుంచి యాదవ కులస్తులు ఎన్నికలలో పోటీ చేయాలన్నారు. యాదవులంతా రాజకీయాలలో రాణించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ప్రతిభతో అన్ని రంగాలలో రాణించి యాదవ కులం అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, వెంకట శివుడు యాదవ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నరసింహ యాదవ్, కేశవయ్య యాదవ్, రామకృష్ణ యాదవ్, చంద్రమోహన్ యాదవ్, గంగాధర్ యాదవ్, ఉమాపతి యాదవ్, రాజశేఖర్ యాదవ్, సాయినాథ్ యాదవ్, గోవింద్ యాదవ్, వెంకటేష్ యాదవ్, కిరణ్ యాదవ్, జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా వచ్చిన యాదవులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగు నీరు

- రైతు సంక్షేమమేకూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పొలం గట్టుపై వెళ్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, నాటేందుకు నారకట్టను తీసుకెళ్తున్న ఎమ్మెల్యే, నాట్లు వేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 28 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మండలకేంద్రంలోని శివాలయం పరిసర ప్రాంతాల్లో శ్రీరంగరాయ చెరువు ఆయకట్టు కింద వరి నాట్లు వేస్తున్న వ్యవసాయ పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా పొలాల్లోకి దిగి రైతులతో కలిసి వరినాట్లు వేస్తూ వారికష్టాలను, సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ..కొద్దిరోజుల క్రితం రైతులు తననుకలిసి శ్రీరంగరాయ చెరువు కింద 1300 ఎకరాల్లో వరిసాగు చేస్తున్నామని ఇటీవల వర్షాలు సరిగా లేక చెరువులో వున్న నీరు సరిపోతుందా లేదా అని ఆందోళన వ్యక్తంచేయడంతో వారి విజ్ఞప్తి మేరకు స్వయంగా తాను క్షేత్రస్తాయిలో పొలాలను సందర్శించినట్లు ఆమె తెలిపారు. వరి పంటలకు సాగునీరు సమస్య రాకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని, చెరువు కింద ఉన్నప్రతి రైతుకు నీరు అందేలా చూస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. అంతేకాకుండా వరి ధాన్యం పండిన తర్వాత కొనుగోలు కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని రైతులకు పొలాల్లోకి వెళ్లేందుకు ఎదుర్కొంటున్న రస్తా సమస్యనుపరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, సింగిల్ విండో ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మినారాయణ, టిడిపిమండల కనీవనర్ గోరంట్ల మారుతినాయుడు, మాజీ మండలకన్వీనర్ గుత్తా ఆదినారాయణ, ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కాయల అనిల్‌కుమార్, బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బండి పరుశురామ్, చిన్నజలాలపురం సుధాకర్, సి.వెంకటేష్, ఏఓ ఎస్.అన్వేష్‌కుమార్, ఏపిఎం ఈశ్వరయ్య, డిప్యూటీ ఎంపిడిఓ అక్బర్, పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి, విఆర్ఓ తాతయ్య, ఎంపిఈఓ ఉమ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఎంపి, ఎమ్మెల్యేలను కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

- జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేలతో ఆత్మీయ కలయిక - అనంతలో ఎమ్మల్యే కాలవతో పూల నాగరాజు బేటి

- నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

ఎమ్మెల్యే సురేంద్ర బాబును సన్మానిస్తున్న పూల నాగరాజు, ఎంపి అంబికా లక్ష్మినారాయణను సన్మానిస్తున్న పూల నాగరాజు, ఎంపి, ఎమ్మెల్యేలను కలిసిన టిడిపినేతలు

అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నూతన టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి జి.శ్రీధర్ చౌదరి జిల్లాలోని ఎమ్మెల్యేలను, ఎంపిని ఆదివారం గౌరవ పూర్వకంగా కలిశారు. జిల్లాలో తెలుగు దేశం పార్టీ బలోపేతం కోసం సహకరించాలని పార్టీ బలోపేతం కోసం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తాము చేసే కార్యక్రమాలకు చేయూతనివ్వాలని వారు ఎమ్మెల్యేలను, ఎంపిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపి, ఇతర ఎమ్మెల్యేలు పూల నాగరాజును అభినందించి సత్కరించారు. అనంతపురం ఆర్టిసి రీజనల్ చైర్మన్‌గా ఉన్న పూల నాగరాజును ఇటీవలే టీడీపీ జిల్లా నూతన అధ్యక్షునిగా పార్టీ రాష్ట్ర శాఖ నియమించిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో జిల్లాలోని ముఖ్యులను కలిసి అందరి చేయూత కోసం ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణకుమార్, ఇతర కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేలను, ఎంపిని కలిశారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును అనంతపురంలో ఆయన నివాసంలో కలిశారు. పార్టీ బలోపేతానికి సహకారం ఎమ్మెల్యేను కోరారు. అదే విధంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను అర్బన్ టిడిపి కార్యాలయంలో కలిశారు. ఆ తర్వాత కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ వారివారి క్యాంపుకార్యాలయాలకు వెళ్లి టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, ఇతర నాయకులు కలిశారు. కర్నూలు జిల్లా ఆలూరులో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌ను కలిశారు. ఈ విధంగా అనంతపురం ఎంపిఅంబికా



లక్ష్మినారాయణతోపాటు ఇతర ఎమ్మెల్యేలు పూల నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపి అభినందించి సత్కరించారు. ఎమ్మెల్యేలతో నియోజకవర్గాల్లో ఉన్న పరిస్థితుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను పూల నాగరాజు సత్కరించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయంసాధించే విధంగా పని చేస్తానని జిల్లాలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు.

కూచిపూడి నాట్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాదించిన ధర్మవరం నాట్యకళాకారులు

గిన్నిస్ బుక్ అవార్డుసాధించిన ధర్మవరం నాట్యకళాకారులు

ధర్మవరంటౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త

హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు శనివారం నిర్వహించిన కూచిపూడి నాట్య కళావైభవం లో ధర్మవరం నాట్యకళాకారులు అబ్బురపరిచారు. ధర్మవరం నాట్యగురువులు బాబూబాలాజీ, రామలాలిత్య శిష్యబృందం 25 మంది కూచిపూడినాట్యంలో పాల్గొని మరొకసారి గిన్నిస్ బుక్ అప్ రికార్డు సాదించినట్టు నాట్యగురువులు బాబూబాలాజీ తెలిపారు.దీంతో నాలుగు సార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులు నమోదయ్యాయని ఆయనతెలిపారు.దీంతో పట్టణ ప్రజలు కళాకారులను అభినందించారు.

భద్రత,నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడను - రైల్వే మేనేజర్ గుప్తా

గుంతకల్ రైల్వే : డిసెంబర్ 28 ప్రభాతవార్త

బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న డిఆర్ఎం గుప్తా.

గుంత కల్ డివిజన్‌లోని గుత్తి నుండి కల్లూరు సెక్షన్‌లో కిలోమీటరు 151/26-34 మధ్య తురకపల్లి మరియు పామిడి మధ్య ఉన్న బ్రిడ్జి నెంబర్ 25 వద్ద పాత స్టీల్ గిర్డర్‌ను, బ్రిడ్జ్ స్లాబ్‌తో చేసే పనుల పురోగతిని డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, నాణ్యత మరియు స్థలంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. తనిఖీ సమయంలో బ్రిడ్జ్. స్లాబ్ భర్తీ పనుల్లో ఆమోదించిన డ్రాయింగ్ నిబంధనలు మరియు రైల్వే బోర్డు మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని గుప్తా సూచించారు. రైలు సురక్షిత నిర్వహణ కోసం ట్రాక్ జియామెట్రీ, డ్రైనేజ్ మరియు రక్షణాత్మక పనులపై సమీప పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ శాఖతో పాటు అనుబంధ విభాగాలు చేసిన కృషిని ప్రశంసిస్తూ, భద్రత మరియు నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి రాజీ లేకుండా, మంజూరైన ట్రాఫిక్ బ్లాక్‌లలో మిగిలిన పనులను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. వీరి వెంట డి.యన్ మణికంఠ మరియు ఆధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అనంతలో శంబాల నటుల సందడి

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో ఘన సన్మానం

థియేటర్లో హీరో, హీరోయిన్ , ఎమ్మెస్ రాజును గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యేతో కలిసి బైక్ ర్యాలీగా వస్తున్న సినీ నటులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఈనెల 24వ తేదీ విడుదలైన శంబాల సినిమా నటులు ఆదివారం అనంతలు సందడి చేసింది. హీరో తండ్రి సాయికుమార్, హీరో ఆది, హీరోయిన్ అర్చన అయ్యర్, మధుసూదన్, ఇంద్రనీల్, అనంతపురం పట్టణానికి చెందిన మరో నటుడు, మటకశిర ఎమ్మెల్యే, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు కలిసి మాసినేని గ్రాండ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో త్రివేణి థియేటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ భారీగా బాణ సంచులు పేలుస్తూ స్వాగతం పలికారు. అక్కడ శంబాల సినిమా ఆడుతున్న త్రివేణి హాల్లోకి వెళ్లి సందడి చేశారు. ప్రేక్షకులు కూడా సినీ నటులను చూసి ఆనందంతో కేకలు వేస్తూ విజిల్స్ వేశారు. శంభాల సినిమా ఈనెల 24వ తేదీ ప్రపంచవ్యాప్తంగా విడుదల అయిందని, ఈ సినిమాని అందరూ ఆదరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సినీనటులు తెలియజేశారు. పైరసీను ప్రోత్సహించకుండా థియేటర్లలోనే సినిమాలు చూడాలని కోరారు. అనంతరం గజమాల తో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్టీకమిషన్‌మెంబర్ వెంకటప్ప, టిడిపి నాయకులు రాయల్ మురళి, దేవల మురళి, ఎంఆర్పిఎస్ నాయకు లు పెద్దన్న, టి సి నాగేంద్ర,తో పాటు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న సినీ నటులు

ఎంపిని కలిసిన కసాపురం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి విజయరాజు

ఎంపితో మాట్లాడుతున్న కార్యనిర్వహణ అధికారి విజయరాజు

ఎంపిని సన్మానిస్తున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి విజయరాజు

అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణం లోని ఎంపీ క్యాంప్ కార్యాల యంలో కసాపురం దేవస్థా నం (గుంతకల్) కార్యని ర్వాహణ అధికారి విజయ రాజు మర్యాదపూర్వకంగా కలుసుకొని, వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కసాపురం దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించాను. జిల్లా స్థాయిలో దేవస్థానం మరింత మంచి స్థానం సంపాదించుకునేలా అభివృద్ధి చేయాలని, ఎంపీ నిధుల ద్వారా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేవాలయంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నాను. ఇప్పటికే గ్రామం మరియు దేవాలయానికి బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు నా వంతు కృషి చేస్తానని తెలియజేశాను. ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు దేవాలయానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని, బస్ షెల్టర్, నక్షత్రవనం, రహదారులు, నీటి వసతి, గది వసతులు, ఆర్చ్, పార్కింగ్, షెడ్స్, ఆధ్యాత్మిక వసతులు వంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా ఉంటానని హామీ ఇచ్చాను. ఈ సమావేశంలో కసాపురం దేవస్థానం అధికారులు, ప్రధాన అర్చకుల బృందం, ఆలయ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

డి.హిరెహాళ్ డిసెంబర్ 28 ప్రభాతవార్త

మంత్రి సవితమ్మ చేతుల మీదుగా నూతన ఉపాధ్యాయులకు సన్మానం

నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులను రాష్ట్ర వెనుకబడిన తరగతులు, జౌళి శాఖ మంత్రివర్యులు సవితమ్మ సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కనకదాసు కళ్యాణ మండపంలో అనంతపురం జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంల నిర్వహించిన సన్మానం కార్యక్రమంలో మంత్రి పాల్గొని నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో డి.హిరెహాళ్ మండలంలో నూతన ఉపాధ్యాయులుగా నియమితులైన నాగరాజు, సురేష్, పృథ్వీరాజు, వినీత, యశోద లను రాష్ట్ర మంత్రివర్యులు మెమెంటోలు అందించి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆమె తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. నూతనంగ నియమితులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధనలతో విద్యార్థులకు విద్యను అందిస్తూ బోధనలో సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగ నిలుస్తూ తమ విధి నిర్వహణను కొనసాగించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇరాళప్ప, శ్రీనివాసులు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

గురువుల ప్రోత్సాహం మరువలేనిది

గురువులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

హిందూపురం టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త

డీఎస్సీ 2025 బ్యాచ్ ఉపాధ్యాయులు ఆదివారం తమ గురువులైన సలీం,బాబా, క్రాంతి అల్లాబకాష్‌లను ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా 2025 బ్యాచ్ డీఎస్సీ నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు దేవరాజ్, తరుణ్, ప్రభుత్వ ఉద్యోగంలోచేరి తొలిజీతం అందుకున్న అనంతరం తమను ఈ స్థాయికి తీసుకువచ్చిన గురువులకు కృతజ్ఞతగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గురువుల మార్గ నిర్దేశం ప్రోత్సాహం లేకుండా ఈ విజయం సాధ్యమయ్యేది కాదని శిక్షణకాలంలో గురువులు మాకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించారని తెలిపారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ తమ స్టూడెంట్లు ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తూ సమాజానికి సేవ చేస్తూ ఉపాధ్యాయ వృత్తిలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి వ్యాధులు దరి చేరవు -సర్పంచ్ మల్లెల వనిత

బ్రహ్మ సముద్రం డిసెంబర్ 28 ప్రభాతవార్త

సర్పంచ్ మల్లెల వనిత

ప్రభుత్వ ఆదేశాల మేరకు గౌరవ పంచాయతీరాజ్ కమిషనర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు మేరకు సంతేకొండాపురం గ్రామ పంచాయతీలో గలమూడు గ్రామాల యందు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు పై ఇంటి యజమానులకు ముందస్తు సమాచారం.సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున కొండాపురం, సుగేపల్లి ,కోనాపురం గ్రామాలలో ప్రతి ఇంటిముందు, ఇంటిపక్కన అపరిశుభ్రత, ఎరువు,చెత్తదిబ్బలు, కలుపు మొక్కలు మరియు ఇంటి పక్కన ముందు సీసీ రోడ్లపై రోడ్డుకు అడ్డంగాచత్త దిబ్బలు మరియు ఇండ్ల ముందు కట్టెలు వేయడం, బండలు నాటడం, ఇంకా ప్రజల కు ఆటంకం కలిగించే పనులు ఏవైనా ఉన్నయెడల మీకు మూడు రోజులు గడవు లోపల తొలగించు కోవాలని మీ ఇంటి పరిసరాలు యందు శుభ్రంగా ఉంచుకోవాలని లేని యడల మూడు రోజులు గడువు తర్వాత పాలకవర్గం అపరిశుభ్రతంగా ఉన్న యడల దానిని అంత యు ట్రాక్టర్ తో పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రం దగ్గరికి తరలిస్తామని తెలియజేస్తున్నాము. ప్రజలు ప్రతి ఒక్కరూ విషయాన్ని గమనించి చెత్త రహిత గ్రామంగా తీర్చడానికి పాలకవర్గానికి సహాయ సహకారాలు అందిస్తారని కోరుచున్నాము.

పులమతి చెరువుకు చేరిన హంద్రీనీవా జలాలు

లేపాక్షి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

పులమతి చెరువుకు చేరుతున్న హంద్రీనీవా జలాలు

మండల పరిధిలోని పులమతి చెరువుకు ఆదివారం హంద్రీనీవా జలాలు చేరాయి. గత నెల రోజులుగా హంద్రీనీవా జలాలు మడకశిర నియోజకవర్గ చెరువులకు వెళ్లాయి. ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు హంద్రీనీవా జలాలు మండలాన్ని తాకాయి. పులమతి చెరువులోకి హంద్రీనీవా జనాలు రావడంతో టిడిపి నాయకులు అశ్వత్థనారాయణ, బాబావలితో పాటు రైతులు, తదితరులు హర్షం చేస్తున్నారు.

కొత్త పంచాయతీలకు ప్రతిపాదనలు

కంబదూరు మండలం చిత్రపటంలోకి కొత్త పంచాయతీలు చేరే అవకాశం

కంబదూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త

కంబదూరు మండలంలో పరిపాలనా సౌలభ్యం, గ్రామీణ అభివృద్ధిని మరింత బలోపేతం చేసే దిశగా కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకోసం గ్రామ ప్రజలు, సర్పంచ్ ఆమోదంతో అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు .ప్రస్తుతం జనాభా అధికంగా ఉన్న గ్రామాలు, విస్తీర్ణం ఎక్కువగా ఉన్న హాబిటేషన్లను విభజించి కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం భావిస్తుంది. తిమ్మాపురం గ్రామపంచాయతీలో ఉన్న ఓబుగానిపల్లి , జక్కిరెడ్డిపల్లి గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా విభజించాలని స్థానిక నాయకులు, ప్రజలు అధికారులను విన్నవించుకున్నారు. మరొకవైపు రాళ్ల అనంతపురం పంచాయతీలో ఉన్న మేళ్ళకుంట, రాళ్లపల్లి గ్రామాలను పంచాయతీగా ఏర్పాటు చేయాలని కొంతమంది ప్రజలు అధికారులను అభ్యర్థించిగా, ఇంకొంతమంది ప్రజలు, నాయకులు పంచాయతీ విభజన వద్దని ఉమ్మడిగా కొనసాగుతామని అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.అభిప్రాయాలు, ప్రజా అవసరాలు, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించినట్లు సమాచారం. కొత్త పంచాయతీలు ఏర్పాటు అయితే సర్కారు పథకాలు సత్వరంగా అమలు, ప్రజలకు మెరుగైన సేవలు, అభివృద్ధి పనులకు అధిక నిధులు అందుబాటులోకి వచ్చే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. కొత్త పంచాయతీల ఏర్పాటు అంశం స్థానిక సంస్థల ఎన్నికలకు కలిసొస్తుందని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది.ఈ ప్రతిపాదనలపై తుది నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలన అనంతరం వెలువడనుంది. నిర్ణయం వెలుబడితే కంబదూరు మండలంలో గ్రామీణ పాలనకు కొత్త ఊపు రావాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త పంచాయతీల ఏర్పాటుతో కంబదూరు మండలం చిత్ర పటంలో పన్నెండుగా ఉన్న గ్రామపంచాయతీల సంఖ్య పెరిగే అవకాశం అవకాశం కనిపిస్తోంది.

డిసెంబర్ 31నే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

కనేకల్ డిసెంబర్ 29 ప్రభాతవార్త

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

జనవరి 1న న్యూ ఇయర్ సందర్భంగా హాలిడే ఉండటంతో పెన్షన్లను డిసెంబర్ 31వ తేదీనే పంపిణీ చేయనున్నట్లు తెలుగు దేశం నాయకులైన ఆనందరాజులు, లాలెప్ప, వన్నారెడ్డి తెలిపారు.,ఈ మేరకు అన్ని గ్రామ మరియు వార్డు సచివాలయాల సిబ్బంది డిసెంబర్ 31న లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఏవైనా కారణాల వల్ల మిగిలిపోయిన పెన్షన్లను జనవరి 2వ తేదీన పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని వారు కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జనవరి ఫస్ట్ వేడుకలు జరుపుకునేందుకు వీలుగా డిసెంబర్ 31నే పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.

ఆకట్టుకున్న ఉచిత వైద్య శిబిరం

150 మంది రోగులకు వైద్య పరీక్షలు

కళ్యాణదుర్గం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఓం శాంతి భవనములో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం , దుర్గం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఓంశాంతి భవనంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో సుమారు 155 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందజేశారు. రోగులకు ఉచితంగా ఈసీజీ, 2 ఎకో, బిపి, మధుమేహం పరీక్షలు చేశారు. అలాగే దృష్టిలోపాలున్న వారికి కంటి పరీక్షలు, దంతాల సమస్యలు ఉన్నవారికి ప్రత్యేకంగా చికిత్సలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నితీష్, భావన, భారతి, ఇర్ఫాన్, చాందిని, ఆయేషా వైద్య బృందం పాల్గొన్నారు. కిమ్స్ సవేరా ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ రాము ఉచిత వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు దుర్గం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కంబాల తిమ్మారెడ్డి, ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నిర్వాహకురాలు కమలాక్షి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి విశేషంగా తరలి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించడం హర్షనీయమని అన్నారు. అనంతరం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డాక్టర్ బృందానికి జ్ఞాపికలు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబదూరు ఓం శాంతి హారతక్క, ఆత్మకూరు మణక్క, శివ ప్రసాద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నేడు గోరంట్లలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

- జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జిఎం సురేష్ పిలుపు

గోరంట్ల, డిసెంబర్ 28 ప్రభాతవార్త

రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం సురేష్ (ఫైల్‌ఫోటో)

శ్రీసత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం "మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన సదస్సు"ను గోరంట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 10.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జిఎం సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోరంట్లలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా క్రియేటర్ కృష్ణ మోటివేషన్ కార్యక్రమాన్ని పోలీస్‌శాఖ, ఈగల్ టీం వారు స్థానిక తహశీల్దార్, ఎంపిడిఒ, వైద్యాధికారులు, మహిళా శిశు సంక్షేమ అధికారులు, మెడికల్ డ్రగ్గిస్ట్ సహకారంతో జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కాపర్లపల్లి అక్కులప్పకు ఉత్తమ సేవారత్న అవార్డు

విజయవాడ వేదికగా అవార్డు ప్రధానం

కళ్యాణదుర్గం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

ఉత్తమ సేవా అవార్డు అందుకుంటున్న ఎంఆర్పిఎస్ నాయకుడు అక్కులప్ప

కళ్యాణదుర్గం మండలం కాపర్లపల్లి గ్రామానికి చెందినఎమ్మార్పీఎస్ నాయకుడు హరిజన అక్కులప్పకు సర్వజన మందిర్ సేవా సొసైటీ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సేవారత్న అవార్డు బహూకరించారు. ఆదివారం విజయవాడలోని ఏ ఎం బి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సొసైటీ వార్షికోత్సవంలో డాక్టర్ లేగల సాయి శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో దళిత వర్గాలపై జరిగిన దాడులను ఎదుర్కొంటూ, వారి సమస్యల పరిష్కారంలో గ్రహీత హరిజన అక్కులప్ప 32 సంవత్సరాలుగా పలుపెరుగని పోరాటం చేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని గుర్తించి సేవా రత్న అవార్డు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పులేటి ప్రసాద్ పలువురు సొసైటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం - వ్యక్తికి తీవ్రగాయాలు

లేపాక్షి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

తీవ్రంగా గాయపడిన బీరేపల్లి లక్ష్మినారాయణ

లేపాక్షి మండల కేంద్రానికి సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడ్డం బీరేపల్లికి చెందిన లక్ష్మినారాయణ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. లేపాక్షి నుండి గుడ్డం బీరేపల్లికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది. తనంతకుతాను కిందపడ్డాడా, గుర్తుతెలియని వాహనం ఢీకొందా అన్న విషయం పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని హైవే అంబులెన్స్‌లో పైలెట్ ప్రకాష్, ఈఎంటి నరసింహమూర్తి హిందూపురం ఆసుపత్రికి తరలించారు.

పారిశుద్ధం తొలగించి గ్రామాన్ని శుభ్రపరిచారు

డి.హిరెహాళ్ డిసెంబరు 28 ప్రభాతవార్త

డ్రైనేజీలను శుభ్రం చేస్తున్న తెదేపా గ్రామ అధ్యక్షుడు తాయప్ప

గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరచి ఆరోగ్యకరమైన వాతావరణంలో ఊరి ప్రజల జీవనం సాగించాలన్న సంకల్పంతో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు తాయప్ప పరిశుభ్రతకు నడుం బిగించారు. ఆదివారం డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం గ్రామంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు తన సొంత నిధులతో జెసిబి తో పారిశుద్ధం తొలగింపు కార్యక్రమం చేపట్టారు. చెత్తా, చెదారం, మట్టితో గ్రామంలోని డ్రైనేజీలు పూడికతో నిండి మురికి నీరు గ్రామంలోని రోడ్లపై పారుతూ దుర్గంధం వెదజల్లుతుండేది. దీంతో గ్రామంలోని ప్రజలు దుర్గంధంతో నానా ఇబ్బందులు పడుతు అనారోగ్యం బారినపడి చికిత్స కోసం ఆసుపత్రులు చుట్టూ తిరుగుతు ఆర్థికంగా నష్టపోతుండేవారు. ఈపరిస్థితులనుండి గ్రామ ప్రజలకు ఊరట కల్పించాలని సంకల్పించిన తెదేపా గ్రామ అధ్యక్షుడు గ్రామంలో శుభ్రత పరిశుభ్రతకు శ్రీకారంచుట్టారు. అందులోభాగంగా తన సొంతనిధులతో జెసిబి ఏర్పాటుచేసి మురికి కాలువల్లో పూడికను తొలగించి రోడ్లపై పారుతున్న మురికి నీటిని డ్రైనేజీల ద్వారా బయటికి వెళ్లాలా సుగుమం చేశారు. జెసిబి తో డ్రైనేజీల్లో పూర్తిగా తొలగిపోని పూడికను పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుభ్రపరిచి మొత్తం పూడికను తొలగించి ఆయా కాలనీల్లో రహదారులను శుభ్రం చేయించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించి శుభ్రంచేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించారు. ప్రతి ఒక్కరూ తనకు జన్మనిచ్చిన గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడితే అన్ని రంగాలందు ఆ గ్రామ ప్రజల అభివృద్ధి చెంది ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవనం సాగిస్తారు.

అందుల ప్రపంచ కప్ టి20లో విజేతగా నిలిపిన దీపికను సభ్యులను అకాడమిలో అభినందించి సన్మానించిన యువత

అగళి డిసెంబర్ 27 ప్రభాతవార్త

కెప్టెన్ దీపికను అభినందిస్తున్న టిడిపి ప్రధాన కార్యదర్శి

మడకశిర నియోజకవర్గ హేమావతి పంచాయితీ కంబాలహట్టి గ్రామానికి చెందిన నిరుపేద ఇంటిలో పుట్టి టి-20 అందుల క్రికెట్‌లో భారత్‌ను ప్రపంచ విజేతగా నిలిపిన ఆ జట్టు కెప్టెన్ దీపికను జట్టు సభ్యులను బెంగళూరులోని వారి అకాడమీలో అగళి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, మధుడి గొల్ల హట్టి ఇరిగేపల్లి గొల్ల హట్టి గ్రామానికి చెందిన యువత క్రికెట్ జట్టు కెప్టెన్ దీపికయాదవ్‌ను బెంగళూరులో ఘనంగా సన్మానించి అభినందించారు. మారుమూల గ్రామంలో పుట్టి భారత్ ను అందుల టి20 క్రికెట్‌లో విశ్వ విజేతగా నిలిపినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు.

అనారోగ్యంతో మాజీ జెడ్పిటిసి గంగమ్మ మృతి

బ్రహ్మసముద్రం డిసెంబర్ 28 ప్రభాతవార్త

మాజీ జెడ్పిటిసి గంగమ్మ ఫైల్ ఫోటో

బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి గంగమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. జడ్పిటిసి గంగమ్మ 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం పార్టీ తరపున జడ్పీటీసీగా ప్రజలకు అనేక సేవలందించారు. జడ్పిటిసి గంగమ్మ మృతికి పలువురు మండల నాయకులు సంతాపం తెలిపారు.

యాదవుల అఖిల బారతఆత్మీయ సమ్మేళనకు తరలివెళ్లిన నాయకులు

అమరాపురం డిసెంబర్ 28 ప్రభాతవార్త

పాల్గొన్న అమరాపురం మండల నాయకులు

అమరాపురం మండల కేంద్రం నుండి సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సాయిరాం ఫంక్షన్ హాల్ ల్లోఆదివారం జరిగిన అఖిల భారత యాదవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో యాదవసంఘం నాయకులు తరలివెళ్ళారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమలతిప్పేస్వామి అధ్వర్యంలో అమరా పురం మండలం నుండి ప్రత్యేక బస్సు లోఎం.నాగరాజు, మద్దనకుంట రఘు,కెంకెర తమ్మరాయప్ప ,మాజీ ఎంపీటీసీ శివకుమార్ ,రవికుమార్, తమ్మడేపలి శివలింగప్ప, కట్టెచిత్తన్న, డీలర్‌లు జయన్న,రమేష్,పీల్ద అసిస్టెంట్‌లు గౌడరంగప్ప, గిరిష్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, కె.సి.హనుమంతరాయ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

ధర్మవరంటౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త

స్వాధీనం చేసుకున్న బియ్యం ఆటో

కర్నాటకకు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్టు వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపిన వివరాల మేరకు...గ్రామీణప్రాం తాలలో పీడీఎస్ బియ్యాన్ని సేకరించి కర్నాటకకు అక్రమంగా తరలిస్తున్నారు.అయితే కర్నాటకకు పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్నట్టు పక్కా సమాచారం రావడంతో పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ పురం సర్కిల్లో వాహనాలను తనిఖీ చేస్తూ ఉండగా ఎలాంటి అనుమతి లేకుండా కర్నాటకకు ఆటోలో పీడీఎస్‌బియ్యాన్ని అక్రమంగాతరలిస్తున్న గుర్తించారు. దీంతో బియ్యాన్నితరలిస్తున్న బాబావలి అనేవ్యక్తిని అరెస్టు చేసి వారి ఆయన వద్ద నుంచి 1300 కేజీల బియ్యాన్ని స్వాదీనం చేసుకోవడంతో పాటు ఆటోను సీజ్ చేశారు. అనంతరం కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

టీడీపీ జిల్లా మీడియా కో ఆర్డినేటర్ కు పలువురు శుభాకాంక్షలు

ధర్మవరంటౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త

టీడీపీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం→

టీడీపీ జిల్లామీడియా కోఆర్డినేటర్ కేశగాళ్ల శ్రీనివాసులు నియమితులైన విషయం తెలిసిందే. దీంతో పలువురు మిత్రులు టీడీపీ జిల్లా మీడియా కో ఆర్డినేటర్ కేశగాళ్ల శ్రీనివాసులు ఇంటికి ఆదివారం పలువురు మి త్రులు జూటూరు మహేంద్ర, శ్రీదేవి, కుణుతూరు వెంకటేశ్, తీర్థప్రసాద్, నూరుద్దీన్ లు కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరించి మరింత ఉన్నత పదవులు పొందాలని వారు కోరారు.

గడప దాటితే అందరూ హిందువులం

హిందూ సమ్మేళనంలో వక్తలు

హిందూపురం డిసెంబర్ 28 ప్రభాతవార్త

ప్రసంగిస్తున్న ప్రభుజీ

గడప లోపలే కులం.. గడప దాటితే అందరూ హిందువులం.. అనే భావనతో హిందుస్థాన్ లో ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని పాటించాలని వక్తలు పిలుపునిచ్చారు. జనసేన నాయకులు నిమ్మకాయల రాము ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ బాలాజీ నగర్ లో హిందూ సమ్మేళన ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేయగా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఇస్కాన్ హరే కృష్ణ మూమెంట్ రాయలసీమ ప్రతినిధి భక్త వృంద ప్రభుజీ, ఆర్ఎస్ఎస్ సంపర్క్ ప్రముఖ్ ఆలూరు రాఘవేంద్ర, డాక్టర్ వెంకటరమణ ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. సెక్యూరిజం అనే పేరుతో కుహనా వాదులు స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్లు అయినా దేశంలో హిందూ సమాజాన్ని అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతమార్పిడులు, లవ్ జిహాదులకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తం కావాలని స్పష్టం చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మిత్రులందరికీ హిందూ ధర్మ పరిరక్షణ కోసం జరుగుతున్న కృషిని వారు కొనియాడారు. లక్షలాది సంవత్సరాల క్రితమే శ్రీరాముడు, శ్రీకృష్ణుడు సనాతన ధర్మాన్ని ఆచరించి ప్రపంచానికి అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో చారు కీర్తి, సురువు రామాంజనేయులు, చంద్రమోహన్ యాదవ్ మొదలగురు పాల్గొన్నారు.

పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు

మంత్రి క్యాంప్ ఆఫీస్‌గా పాత తహశీల్దార్ కార్యాలయం..!

-నూతన సంవత్సరంలో ప్రారంభానికి ముస్తాబవుతున్న కార్యాలయం

ఉరవకొండ, డిసెంబరు 28 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ పాత భవన సముదాయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ క్యాంపు ఆఫీస్ ఏర్పాటవుతోంది. తహశీల్దార్ కార్యాలయం నూతన భవన సముదాయం నిర్మాణం జరిగిన తరువాత పాత కార్యాలయంను ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ రికార్డులు భద్రపర్చడానికి, వీఆర్‌వోల కార్యకలాపాలకు కేటాయించారు. ఈక్రమంలోనే మూతబడిన సబ్‌జైలులో రెవెన్యూ రికార్డుల గదిను ఏర్పాటు చేసి పాత తహశీల్దార్ కార్యాలయ భవన సముదాయం మొత్తం ఖాళీచేసి మంత్రి క్యాంపు కార్యాలయంను ఏర్పాటు చేస్తున్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండకు వచ్చినపుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవడానికి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వినియోగిస్తూ వస్తున్నారు. ఇప్పుడు పాత తహశీల్దార్ కార్యాలయంలో మంత్రి క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేస్తుండటంతో మంత్రి ప్రజలకు మరింత చేరువ కానున్నారు. పాత తహశీల్దార్ కార్యాలయంను 1910లో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం పీడబ్ల్యూడీ శాఖ ద్వారా నిర్మించింది. ఈ కార్యాలయ సముదాయంలోనే గతంలో కోర్టు, తహశీల్దార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ, సబ్‌జైలును ఏర్పాటు చేశారు. కాలక్రమేనా కోర్టు ప్రత్యేకంగా ఏర్పాటు కాగా మోన్నటివరకు తహశీల్దార్ కార్యాలయం కొనసాగగా ఇప్పటికీ సబ్ ట్రెజరీ, వెనుక భాగంలో జైలు కొనసాగుతున్నాయి. తహశీల్దార్ కార్యాలయం నూతనంగా ఏర్పాటు చేసిన తరువాత రెవెన్యూ రికార్డులు, వీఆర్‌వోల గదిగా మాత్రమే పాత తహశీల్దార్ కార్యాలయంను వినియోగిస్తూ వస్తున్నారు.

కోడిపల్లిలో హిందూ సమ్మేళనం

లేపాక్షి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న దత్తానందగిరిస్వామి

మండల పరిధిలోని కోడిపల్లి వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం హిందూ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దత్తానందగిరిస్వామి, సుధా స్రవంతి మాట్లాడుతూ దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా హిందువులపై దుష్ట శక్తులు దాడులు చేస్తున్నాయన్నారు. హైందవ ధర్మం పాటిస్తున్న హిందూ సోదరులకు రక్షణ కరువైందన్నారు. మనల్ని మనమే కాపాడుకోవా

సంచార జాతికి చెందిన వారం సహాయం చెయ్యండి మహా ప్రభో - ఎరుక చెప్పడమే జీవనాదారం

చిన్నారులతో పూట పూటకు కష్టపడుతూ కాలం వెల్లదీస్తున్న దృశ్యాలు

నంబులపూలకుంట, డిసెంబర్ 28 ప్రభాతవార్త

సంచార జాతికి చెందిన వారం సహాయం చెయ్యండి మహా ప్రభో అంటూ ఓ మహిళ అధికారులను వేడుకుంటున్నారు. ఎన్పి కుంట మండలానికి చెందిన తొత్తు నాగశ్రీ (40)రమణతో వివాహం చేయగా కడపకు జీవనాధారం కోసం పొట్ట చేత పట్టుకొని వెళ్లగా వారికి ఇద్దరు కూతురు, కుమార్ జన్మించారు. భర్త రమణ రోజువారి కూలీగా వెళ్ళగా భార్య నాగశ్రీ ఎరుక చెప్పడం వచ్చిన డబ్బులతో పిల్లలకు కడుపు నింపడం కోసం పడరాని పాట్లు పడినట్లు నాగశ్రీ కన్నీరు మున్నీరయ్యారు. అంతలోనే దురదృష్టవశాత్తు భర్త రమణకు ఆరోగ్యం సరిగా లేక పోవడంతో అత్తారింటికి ఎన్పి కుంట వచ్చే సారు. ఊరి బయట పందుల పెంపకం చేస్తూ, మరోవైపు ఎరుక (గెద్దె) చెబుతూ దాని ద్వారా వచ్చే డబ్బుతో జీవనం సాగిస్తున్నారు. పొట్టకూటి కోసం ఊరు ఊరూరు తిరుగుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నామని తెలిపారు. ఇప్పటికి తమకు ఆధార్ కార్డు కానీ, రేషన్ కార్డు కానీ లేవన్నారు. ఇప్పటికి ఊరికి దూరంగా ఇల్లు లేక దుర్భర జీవితం అనుభవిస్తున్నామని ఇకనైనా ప్రభుత్వాధికారులు పాలకులు స్పందించి మా కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకుంటుంది.

ఈ డ్రగ్స్ మాకొద్దు " వీడియో ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఆవిష్కరిస్తున్న నల్లపల్లి విజయభాస్కర్

యువకులు, విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి బారిన పడి ఎదుర్కొంటున్న కష్టాలను లఘు చిత్ర దర్శకుడు విజయసింహ రూపొందించిన వీడియోను ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయభాస్కర్ ఆదివారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం డ్రగ్స్ మహమ్మారి వల్ల యువ త విద్యార్థులు వారి కుటుంబాలు చాలా నష్టపోతున్నాయని, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను టీచర్లు వివరిం చాలని, డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలపై ఒక పాఠ్యాంశాన్ని విద్యార్థులకు పరిచయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లాభా పేక్ష లేకుండా సమాజిక చైతన్యం కోసం ఇటువంటి వీడియోలు రూపొందించిన డైరెక్టర్ విజయసింహని అభినందించారు.

పార్లమెంట్ సభ్యులు అప్పలనాయుడును కలిసిన డేగల

శింగనమల, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఎంపి అప్పలనాయుడుతో డేగల కృష్ణమూర్తి

విజయనగరం పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కలిశెట్టి అప్పల నాయుడును ఆదివారం విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు.

పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి ఏపీటీఎఫ్ డిమాండ్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్ నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి జిజపా తిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ సి రాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా పూర్వ అధ్యక్షులు బి.వెంకటేశులు హాజరై మాట్లాడుతూ.. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి తక్షణమే మినహాయించాలని ఇది ఆచరణకు విలుకాని విధంగా ఉందని పదవ తరగతి వంద రోజుల శిక్షణా కార్యక్రమం ఉపాధ్యాయులకు విద్యార్థులకు మానసిక వేదనకు గురి చేసేలా ఒక్క రోజు కూడా పబ్లిక్ హాలిడేస్‌లో కూడా నిర్వహి స్తుండడం విద్యార్థులకు యాంత్రికంగా మానసిక ఒత్తిడిని కలుగజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్య లు డేనియల్ నాగరా జు, మోహన్ రెడ్డి, బొమ్మయ్య, రామాంజనేయులు, నరేష్ కుమార్, సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు సర్దార్ వలి, లక్ష్మిప్రసాద్ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగలకుంట కేశవరెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

గంగలకుంట కేశవరెడ్డి

ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తాడిపత్రి పట్టణానికి చెందిన గంగలకుంట కేశవరెడ్డిని ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమా వేశం నంద్యాలలోని జి.పుల్లారెడ్డి భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా గంగల కుంట కేశవరెడ్డిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గంగలకుంట కేశవరెడ్డి మాట్లాడుతూ రెడ్ల సంక్షేమం గురించి ప్రభుత్వం పట్టించుకోవాలని రెడ్ల హక్కుల కోసం, ఐక్యత కోసం రెడ్డి యువత ముందుకు రావాలని పిలుప ునిచ్చారు. తదనంతరం 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు.

తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీధర్ చౌదరి లను ఆదివారం అనంతపురంలోని రహదారుల భవనాల శాఖ అతిథి గృహంలో సన్మానిస్తున్న సింగనమల మాజీ జెడ్పిటిసి శాలిని, సింగనమల టిడిపి నేత చిదంబర దొర

జిల్లా క్రీడాకారుల అభివృద్ధిలో శ్రీనివాసులు పాత్ర మరువలేనిది - ఏడిసిఏ అధ్యక్షులు శ్రీనాథ్

అనంతపురం సిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త

సీనియర్ క్రీడాకారుల చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న మాజీ క్రీడాకారులు

జిల్లాలో క్రికెట్ అభివృద్ధిలో శ్రీనివాసులు చేసిన కృషి మరువలేనిదని ఏడిసిఏ అధ్యక్షు లు శ్రీనాథ్ పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన సీనియర్ క్రీడాకారులు శ్రీనివాసులుతో పాటు కిరణ్‌కుమార్, మధుసూధ న్‌ల సంతాప సభను ఆదివారం నిర్వహించారు. ఏడిసిఏ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమంలో ఏడిసిఏ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్, కార్యదర్శి యుగంధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహి ంచిన కార్యక్రమానికి పలువురు సీనియర్ క్రీడాకారులు మాజీ కమిటీ సభ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ క్రీడాకారులు శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, మధు సూధన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ క్రీడాకారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఎన్ఎంయు ఆధ్వర్యంలో ఘన సన్మానం

కదిరి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఉద్యోగులను సన్మానిస్తున్న ఎన్ఎంయు నాయకులు

స్థానిక ఆర్టిసిడిపోలో ఏడిసిలుగా విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ ఇన్స్‌పెక్ట గ్రేడ్-3లుగా పదోన్నతి పొందిన బి.ఉత్తన్న, సాయినాథ్, సి.సుబ్బారెడ్డిలకు ఎన్ఎంయు నాయకులు శనివారం దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పివి.రమణరెడ్డిలు చేసిన విశేష కృషి వల్లే నేడు కదిరి డిపోలో పెద్ద ఎత్తున పదోన్నతులు వచ్చాయ నియూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పదోన్నతి పొం దిన ఉద్యోగులు బాధ్యతతో విధులు నిర్వర్తించి సంస్థను ప్రగతి బాటలో నడిపిం చడంతో పాటు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురా వాలని, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు మోకా హరిమోహన్ తెలిపారు. పదోన్నతులు కల్పిం చినరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అసోషియేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్వి.రమణ, బైరిశెట్టి, అశ్వర్థమయ్య, శ్రీనివాసులు, సురేందర్‌రెడ్డిలు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆటా పురస్కారం అందుకొన్న అప్పిరెడ్డి హరినాథరెడ్డి

అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అవార్డు అందుకుంటున్న అప్పిరెడ్డి హరినాథరెడ్డి

తెలుగు భాషా సాహిత్యరంగాలలో అనంతపురం కేంద్రంగా డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న సేవలకు గాను అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) వారు ఆటా ఎక్సెలెన్స్ అవాంర్డను శనివారం సాయంత్రం ఆటా వేడుకలు సందర్భంగా హైదారాబా ద్‌లోని రవీంద్ర భారతిలో అందుకొన్నా రు. ఈ కార్యక్రమంలో ఆటా అధ్యక్షులు చల్లా జయంత్, బోర్డు మెంబర్స్ సతీష్ రెడ్డి, ముదిరెడ్డి, శ్రీకాంత్, సాయినాథ్ తదితరుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. డా అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న సాహితీ పరిశోధన, కార్యక్రమాల నిర్వహణను అభినందించారు.ఈ సందర్భంగా ఆటా పత్రిక అమెరికా భారతికి లిటరరీ కో ఆర్డినేటర్‌గా డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డిని ప్రకటించారు.

గురుశిష్యుల బంధం దృఢమైన రామాంజనేయ బంధం

కూడేరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

శిష్యుడు గురువును అభినందిస్తున్న దృశ్యం

కూడేరు మండలం కూడేరు గ్రామ పంచాయతీ పరిధిలోని కడదరకుంట గ్రామ నివాసులైన తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ముచ్చటగా మూడవసారి కావడం మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు శ్రీధర్ చౌదరిని కలిసి అభినందనలు తెలియజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన బీసీ బడుగు బలహీనవర్గాలకు చెందిన కురుబ సామాజిక వర్గం నాయకుడు జాతీయ పార్టీ అయిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ గురువుగా భావించే, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిని ఆదివారం అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అలాగే శ్రీధర్ చౌదరి కూడా బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్‌ను కూడా అభినందించారు. వీరిద్దరి కలయికతో ఉరవకొండ నియోజకవర్గంలో మంచి పేరు ప్రఖ్యాతులుగా ఉన్న గురు శిష్యుల అనుబంధం, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆశీస్సులు వీరిద్దరికీ ఉండడం, గతంలో జరిగిన ఎన్నికలలో మంత్రి గెలుపు కోసం అహర్నిశలు శ్రమ పడడం. ఎన్నికలలో దూసుకెల్లడం వారి అన్ని రకాల ప్రయత్నాలతో గెలుపు కోసం కృషి చేశారు. ఇద్దరూ ఇద్దరే అని కూడేరు మండల వ్యాప్తంగా వారి అనుబంధం గురించి తెదేపా బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేసారు.

నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి - కూడేరు సీఐ రాజు

కూడేరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా కూడేరు మండలంలో పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు తెలిపారు. ప్రధాన రోడ్లల్లో కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీలు, అనుమతి లేని పార్టీలు, భారీ సౌండ్ బాక్సులతో శబ్ద కాలుష్యం సృష్టించడం వంటివి చట్టరీత్యా నిషేధమని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు, చట్టపరమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

శ్రీఅశ్వత్థనారాయణస్వామికి పంచామృతాభిషేకాలు

పెద్దపప్పూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

శ్రీఅశ్వత్థనారాయణస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన అశ్వత్థంలో వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామికి అర్చకులు ఆదివారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వామివారిని పూలమా లలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే శ్రీచక్రభీమలింగే శ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరంగనాథస్వామి కళ్యాణం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగ నాథస్వామి కళ్యాణం నిర్వహించిన దృశ్యం

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కళ్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని స్వామివారి కళ్యాణోత్సవాన్ని కన్నులపం డువగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరిం చారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ, సుగంధపుష్పాలతో శాస్త్రోక్తంగా వేదపండితులు సుబ్బారావు, రంగనాథశర్మలు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహిం చారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. గోవిం దనామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. హాజరైన భక్తులు నిత్యాన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగ నాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, ఆలయ ఇఒ రామాం జనేయులు, సిబ్బంది కాశీ, భక్తులు పాల్గొన్నారు.

జనవరి 2 నుంచి భూముల రీ సర్వే - తహశీల్దారు ప్రసాద్

కూడేరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని రైతుల భూములు రీసర్వే జరుగు రెవిన్యూ గ్రామాలైన, కమ్మూరు, గొటుకూరు, మరుట్ల గ్రామాలలో జనవరి రెండవ తేదీ నుండి రీసర్వే జరుగుతున్నందువలన ఆయా గ్రామ రెవెన్యూ విలేజ్ యందు గ్రామ సభల ద్వారా ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భూములు ఉన్న రైతులుమీ భూములు, హద్దులు కొలతల నిమిత్తం రెండు రోజులు ముందే మీకు నోటీసుల ద్వారా తెలియజేస్తామని వారి గ్రామాలలో రిసర్వే గ్రూప్ నందు కూడా పోస్ట్ చేస్తామని రైతుల ప్రతి ఒక్కరూ సమావేశంలో తప్పక హాజరై వారి భూహద్దులు గ్రామ రీ సర్వేటీమ్ కు చూపించాలి కాబట్టి, అలాగే రైతులు మీరు మీ భూమికి సంభందించి గ్రామ సర్వే టీమ్ కు కచ్చితంగా ఈ క్రింది డాక్యుమెంట్స్ అందజేయాలని తెలిపారు.పట్టాదారు పాసుపుస్తకాలు, అసైన్మెంట్ డి పట్టా ,భూమికి సంభందించి ఏవైనా రిజిస్టర్ డాక్యుమెంట్స్, రైతుఫోటో, ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్,కులం యొక్క వివరాలు మరియు ఒకవేళ భూమి చుక్కలు భూమి అయి ఉండి గతంలో ఎన్ఓసి వచ్చి ఉంటే వాటి నకలు, ఎన్ఓసి రాకుంటే,ఆర్ హెచ్ కాఫీ ఈసీ1956 నుండీ 2025 ,రిజిస్టర్ డాక్యుమెంట్స్ అన్నియును నకలు కచ్చితంగా అధికారులకు అందజేయాలన్నారు. గ్రామ సభలు జరిగే రెవెన్యూ గ్రామాలు నేడు అనగా 29 సోమవారం,గొటుకురు 10 గంటలకు,కమ్మూరు మధ్యాహ్నం రెండు గంటలకు, 30వ తేదీ ఉదయం 10 గంటలకు మరుట్ల గ్రామల యందు గ్రామ సభలకు హాజరుకావాలని రైతులను రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ ఆయా గ్రామాల ప్రజలను పత్రికా ముఖంగా కోరారు.

నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 28 ప్రభాతవార్త

సిఎండి శివశంకర్

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు అనగా సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం , శ్రీ సత్య సాయి జిల్లా ,తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు 89 7771666 1కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యల ను సిఎండి దృష్టికి తీసుకురాద లచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబా టులో ఉండేలా చూసుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా నగరంలో ట్రాఫిక్ నిబంధనలు అర్బన్ డిఎస్పి వి, శ్రీనివాసరావు

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

అర్బన్ డిఎస్పి వి శ్రీనివాసులు

అనంతపురం నగరవాసులకు మరియు బయటి నుండి వచ్చు వాహనదారులకు నేటి నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అర్బన్ డిఎస్పి వి, శ్రీనివాసరావు చెప్పారు. నేటి నుండి సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులందరూ పాటించాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. కళ్యాణ్ దుర్గం, బళ్ళారి, వైపు నుండి ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు నగరంలోకి వచ్చే క్రమంలో సుభాష్ రోడ్, రాజు రోడ్డు మీదుగా శ్రీకంఠం వైపు నుండి ఆర్టీసీ బస్టాండుకు చేరుకోవాలన్నారు. అలాగే తాడపత్రి వైపు నుండి వచ్చు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు ఎన్టీఆర్ మార్గ్ లేదా చెరువు కట్ట కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న రహదారిలో వాహనాలు వెళ్ళవలసిందిగా తెలియజేశారు. కావున వాహనదారులు అందరూ సహకరించాల్సిందిగా వాహనదారులకు తెలియజేశారు.

పేదలకు, విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

పంచడానికి సిద్ధం చేసిన దుప్పట్లు

ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాత్రి తాడిపత్రి పట్టణంలో వివిధ కూడళ్ళలో బయలు ప్రాంతంలో నిద్రిస్తున్న పేదలకు దుప్పట్లు పం పిణీ చేశారు. అదేవిధంగా సౌభాగ్యసింధు బాల కళ్యాణ ఆశ్రమంలోని విద్యార్థులకు సైతం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ అధ్యక్షులు రామాం జనేయులు మాట్లాడుతూ అభాగ్య లకు, నిరుపేద విద్యార్థులకు తమవంతు సేవ చేయాలన్న ఉద్దేశ్యం తో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మరో రెండు రోజులపాటు ఆశ్రమంలోని పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేపడ తామని తెలియజేశారు. బాల కళ్యాణ ఆశ్రమం వ్యవస్థాపక కమిటీ మెంబర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ దానం చేయడం మానవ ధర్మం అని తెలియచేశారు. బాల కళ్యాణ ఆశ్రమం ఉపాధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జు నరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమంది మన్ననలు పొందు తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు, గౌరవాధ్యక్షులు గురప్ప, కన్వీనర్ శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్, ఉపాధ్యక్షులు కుమారస్వామి, కరుణాకర్, శ్రీనివాసులు, కార్యదర్శి లక్ష్మినారాయణ, సౌభాగ్య సింధు ఆశ్రమ అధ్యక్షులు తంగుటూరి చంద్రంశేఖర్, వ్యవస్థాపక కమిటీ మెంబర్ రామసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సవితను కలిసిన కురుబ సంఘం అధ్యక్షులు బండి ఈశ్వరయ్య

అనంతపురం రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

మంత్రి సవితను కలిసిన బండి ఈశ్వరయ్య.

అనంత జిల్లా కురువ ఆత్మీయ ఉద్యోగ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చేసిన చేనేత శాఖ మంత్రి సవితను అనంత రూరల్ మండలం కురవ సంఘం అధ్యక్షులు బండి ఈశ్వరయ్య ఆదివారం మర్యా దపూర్వకంగా కలిసి ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి సవితకు అనంత రూరల్ మండలంలో కురవలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసి, రూరల్ మండలం లోని కురుబల సమస్యలు పరిష్కరించి కురుబ ల సంక్షేమానికి పాటుపడాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

విద్యార్థులకు అన్నదానం.

అనంతపురం రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

విద్యార్థులకు అన్నదానం చేస్తున్న దృశ్యం.

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ .పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. శ్రీ స్వామి దయానంద సర స్వతి ఆశ్రమంలో విద్యార్థులకు ఆదివారం అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు హరినాథ్ రెడ్డి సతీమణి శ్రీమతి సౌజన్య పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమము సాకారం అందించారు. అన్నదానంతో పాటు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్మలమురళి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాల న్నారు. ఉన్న దానిలో విద్యార్థులు సర్దుకుపోయే మనస్తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. చదువుకు మించిన సంపద లేదన్న విషయాన్ని గ్రహించి ప్రతి ఒక్కరూ చదువులో రాణించాలన్నారు. మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని, సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని చెప్పారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు శ్రీ స్వామి సత్యాత్మానంద, శ్రీ చక్రపాణి, విష్ణువర్ధన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కక్కలపల్లి కాలనీ లో స్వామిత్వ గ్రామ సభ

అనంతపురం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :

స్వామిత్వ గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం.

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ గ్రామపంచాయతీలో గ్రా మ సర్పంచ్ తేజశ్వని ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి దివాకర్ స్వా మిత్వ గ్రామ సభకార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ స్వామిత్వ ద్వారా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఇంటి కొలతలను, అదేవిధంగా ఇంటి యజమాని ఆధార్ కార్డు లను సచివాలయ సిబ్బ ంది నమోదు చేయడం జరుగుతుందని కావున గ్రామంలోని ప్రతి ఇంటి యజ మాని వారి ఇళ్లను కొలతలు వేయించుకుని స్వామిత్వలో ఇంటి యజ మాని ఆధార్ కార్డు తప్పకుండా నమోదు చేయించు కోవాల న్నారు.ఈ కా ర్యక్రమంలో క్లస్ట

04ATP28_04ATP28.qxd 28-12-2025 PM 10:58 Page 1

నూతన ప్రభుత్వఉద్యోగులకు సన్మానం, నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

నూతన కురుబ ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం, 2026 సంవత్సరం నూతన క్యాలెండర్‌లను ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అరవేటి పద్మావతి, ప్రధాన కార్యదర్శి మంగళ కుంట నాగరాజు, కోశాధికారి అట్టే ఓబులేసు ఆధ్వర్యంలో స్థానిక కనకదాస కల్యాణ మండపంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, ఎంపీ బికె పార్థసారథి పాల్గొన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ. .ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఎంతో క్రమశిక్షణతో చదివి ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ఓర్పు సహనము కష్టాలను ఎదుర్కొని అహర్నిశలు చదివి ఈరోజు సమాజంలో గౌరవప్రదమై నటువంటి ఉద్యోగాలు సాధించిన మీరు మన సమాజానికి మన కురుబ కులానికి సేవ చేస్తూ అందరి మన్ననలు పొందా లని భవిష్యత్తులో ఇంకా మంచి ఉన్నత స్థాయికి వెళ్లాలని, సమాజంలో శాంతిభద్రతలను కాపాడాలని ఇటీవల ఎస్సై, పోలీస్ ఉద్యోగాలు సాధించినటువంటి ఏడు మంది ఎస్ఐలకు 30 మంది కానిస్టేబుల్ ఉద్యోగ లకు సూచించారు. అలాగే ఇటీవల మెగా డీఎస్సీ 2025 నందు ఎంపికైన 50 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు తరగతిగది నాలుగోడల మధ్య మన దేశ భవిష్యత్తు నిర్మితం అవుతుందని అలాంటి అవకాశం మీకు ఉందని మీరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి పేద ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థు లకు మంచి విద్యను బోధించి మంచి క్రమశిక్షణను సంస్కారాన్ని , మానవీ య విలువలను పెంపొందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తిదిద్దాలని సూచించారు. అలాగే ఎంబిబిఎస్, జేఈఈ లో మంచిర్యాంకులు సాధించిన విద్యార్థులకు మీరు పేద ప్రజలకు మంచి మెరుగైన వైద్యం అందించి సమాజంలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కురుబల ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలని గౌరవ బీసీ సంక్షేమం,ఆర్థికంగా వెనుకబడిన బలహీనవర్గాలు సంక్షేమం మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవిత సూచించారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి మాట్లా డుతూ..ఈ పోటీ ప్రపంచంలో కురుబ విద్యార్థులు సాధించిన ఈ గొప్ప విజయం అందరికీ ఆదర్శం, స్ఫూర్తిదాయకమని మీరందరూ సమాజానికి మన కురుబ కులానికి ఎంతో కొంత సేవ చేస్తూ సహాయ సహకారాలు అందిస్తూ కురుబ కులంలో ఐకమత్యాన్ని పెంపొందించాలని సూచించారు. కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన ఉద్యోగులకు 109 మందికి సన్మానం చేయడం గర్వించదగ్గ విషయమని మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ కొనియాడారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ.. ఇలా సన్మాన కార్యక్రమం పొందుతున్న ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. అన్ని రంగాలలో కురవ సామాజిక వర్గానికి చెందిన మనం అత్యుత్తమ ప్రతిభ కనపరచడం ఎంతో గర్వించదగ్గ విషయమని మాజీ మేయర్ రాగే పరుశు రాం గారు తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ..ఇలాంటి సభను ఏర్పాటు చేయడం వల్ల కురుబలలో ఐకమ త్యం పెంపందుతుందని అన్నారు. అలాగే కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు తుప్పటీశ్వరి గారు ప్రముఖ డాక్టర్ మహేష్, యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ పార్వతి కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీని వాసులు, కృష్ణ మూర్తి, ఆవుల కృష్ణ, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు. అందరూ కురుబలు అన్ని రంగా ల్లో రాణిం చాలని ఐకమత్యంగా ఉం డాలని సూచించారు. ఆ తర్వాత మంత్రి వర్యులు శ్రీమతి సవిత గారు ఎంపీ బీకే పార్థసారథిగారు మరియు ప్రజాప్రతి నిధులు కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కాల మానిని ఆవిష్కరించారు.ఆ తర్వాత కురువకుల బాంధవుల సమక్షంలో నూతనంగా ఎంపికైన ఎస్సైలు పోలీస్ కానిస్టేబుల్స్ మరియు మెగా డీఎస్సీ 2025 నువ్వు ఎంపికైన ఉపాధ్యాయులకు ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ ఉద్యో గులకు ప్రమోషన్ పొందిన ఉద్యోగులను సన్మానించాలని సదుద్దేశంతో ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయాలనే ఆలోచన రావడం వారి కర్తవ్యానికి నిదర్శనం అని అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమం మునుపెన్నడు చేయలేదని ఇదే మొదటిది అని, అన్ని పార్టీల నాయకులను ఒకేవేదిక మీదకు తీసుకురాగల శక్తి కురుబ ఉద్యోగులసంక్షేమ సంఘ నాయకులకే ఉందని వక్తలు కొనియాడారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉద్యోగులందరికీ మంచి రుచికరమైనటువంటి భోజన సదుపా యాన్ని కల్పించినటువంటి రుచిస్ రెస్టారెంట్ అధినేత బండి వెంకటరమణని, మెమంటోస్ దాత నాగార్జునని, సహాయా సహకా రాలు అందించిన తుప్పటి ఈశ్వరయ్య గారిని పెద్దలు అందరూ ప్రశంసిం చారు. గతప్రభుత్వంలో ఉద్యోగం కోల్పోయిన లీదీ నాగభూషణం గారికి రివిగిగీ సూపరింటెండెంట్ గా తిరిగి పునర్ నియామకం చేయటానికి కృషి చేసిన మంత్రి సవితకు కురుబ ఉద్యోగుల సంక్షేమ సం ఘం కృతజ్ఞతలు తెలిపింది. తర్వాత మంత్రి సవిత, లీశి పార్థసారథి ప్రజాప్రతి నిధులు ఉద్యోగులందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అరవేటి పద్మావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళ కుంట నాగరాజు, కోశాధికారి అట్టే ఓబులేసు, గౌరవాధ్య క్షులు దండు వెంకట రాముడు, అడ్వైజరి కమిటీ చైర్మన్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు బుల్లె ఆదినారాయణ, హరికృష్ణ, రుషింగమయ్య, జగన్నాథ్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శంకర్,సంయుక్త కార్యదర్శి సూర్యనారాయణ, చిత్ర పుల్లయ్య, బి.కె.నారాయణ, జనార్ధన్, మహిళా అధ్యక్షురాలు బండి శ్రీదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మిదేవి, వివిధ నియోజకవర్గాల కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత తదితరులు

హోరాహోరీగా సాగుతున్న ఏఎస్ఎ ఉమెన్ టీ-20 టోర్నీ

అనంతపురం సిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా ఏఎస్ఏ ఉమెన్ కప్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నీలో భాగంగా ఆదివారం పలు జట్ల మధ్య హోరాహోరీగా సాగాయి. ఆర్డిటి క్రీడా మైదానంలో సౌథెర్న్ స్ట్రైకర్స్ టీం ఏఎస్ఎ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీం ఏఎస్ఎ జట్టు 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 145 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన సౌతర్న్ స్ట్రైకర్స్ జట్టు 19.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 146 పరుగులు సాధించి విజయాన్ని అందుకుంది. అదే విధంగా కడప, మయూక అకాడమి మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో కడప జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 113 పరుగులు సాధజంచగా అనంతరం బ్యాటింగ్ చేసిన మయూక అకాడమి 17.5 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 114 పరుగులు సాధించి విజయాన్ని అందుకుంది. అదే విధంగా విజయవాడ సంప్రసిద్ధి అకాడమి మధ్య జరిగిన మ్యాచ్‌లో విజయవాడ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 79 పరుగులు మాత్రమే సాధించగా అనంతరం బ్యాటింగ్ చేసిన సంప్రసిద్ధి అకాడమి 12.5 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 80 పరుగులు సాధించి భారీ విజయాన్ని నమోదు చేసింది. అదే విధంగా చిత్తూరు టీం అనంతపురం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టు 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 126 పరుగులు సాధించగా అనంతరం బ్యాటింగ్ చేసిన టీం అనంతపురంజట్టు 18.3 ఓవర్లకు 107 పరుగులు సాధించి ఆల్ ఔట్ కావడంతో చిత్తూరుజట్టు 19 పరుగులతో విజయాన్ని సాధించింది. ఆయా మ్యాచ్ లలో ప్రతిభ కనబర్చిన ఆల్ రౌండ్ క్రీడాకారులకు ఏడిసిఏ కార్యదర్శి యుగంధ ర్‌రెడ్డితో పాటు మాజీ ఆంధ్ర మహిళా క్రీడాకారులు ఇతర అతిథులు మెమెంటోను అందించారు.

సౌత్ స్ట్రైకర్ ఆల్ రౌండర్‌కు మెమెంటోను అందిస్తున్న మాజీ ఆంధ్ర మహిళా క్రీడాకారిణిలు

విద్యుత్ కాంట్రాక్టర్, ఏఈల నిర్లక్ష్యం.. నిండు ప్రాణం బలి

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

కదిరి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

విద్యుత్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలమైన ఘటన కదిరి రూరల్ మండలంలోని పట్నం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. రాచువా రిపల్లి తాండాకు చెందిన యువకుడు సాయికుమార్‌నాయక్ విద్యుత్ కాంట్రాక్టర్ వద్ద దినసరి కూలీగా విధులు నిర్వహిస్తున్నాడు. పట్నం గ్రామంలో ఎల్‌సెం తీసుకోకుండానే యువకుడు సాయికుమార్ నాయక్‌ను విద్యుత్ స్తంభం ఎక్కించడంవల్ల ప్రమాదంజరిగి విద్యుత్‌ఘాతంలో సాయి కుమార్ నాయక్ అక్కడికక్కడే మృతిచెందాడు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే యువకుడు మృతిచెందాడని బంధువులు, గ్రామస్తులు మృతదే హంతో స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట రోడ్డుపై భైటాయించి ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి, బాధితుల వద్దకు చేరుకుని న్యాయం చే స్తామనిచెప్పడంతో కుటుంబ సభ్యులు ఒప్పుకోక పోవడంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త పరి స్థితులు నెలకొన్నాయి. మృతికి కారకురాలైన విద్యుత్ శాఖ ఏఈ శివతేజ, సిబ్బంది కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భాదిత కుటుం బానికి ప్రభుత్వం న్యాయం చేయాలనికోరారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు ధర్నాను విరమించారు.

విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన సాయికుమార్ నాయక్

తిరుమలలో శరభయ్య యాదవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త

కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి నిలయమైన తిరుమలలో యాదవ కులానికి చెందిన శరభయ్య యాదవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తెలిపారు. ఆదివారం పుట్టపర్తి సాయి ఆరంభంలో జరిగిన యాదవ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమలలో యాదవ కులానికి చెందిన శరభయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో యాదవులకు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి యాదవ భవనం నిర్మిం చాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. విశాఖపట్నంలో యాదవ భవనానికి ప్రభుత్వం 50 సెంట్లు స్థలం కేటాయించిందన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం యాదన్న పథకం అమలు చేయబోతుందన్నారు. యాదవుల నుచదువుకుంటున్న విద్యార్థులతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.

మాట్లాడుతున్న యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్

మాట్లాడుతున్న యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్

ప్రజల సహకారం భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సాధ్యం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదివారం ప్రధాన రహదారులను,డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె నేరుగా ప్రజలతో మాట్లాడుతూ.. ప్రజల భాగ స్వామ్యంతోనే స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా డ్రైనేజీలో మద్యం సీసాలు, ప్లాస్టిక్ కవర్లు తదతర వ్యర్థాలతో నిండి దుర్గంధమయంగా ఉండటాన్ని గమనించి అధికా రులను మందలించారు. అలాగే కిరాణా, టిఫెన్ సెంటర్లలో ఇతర షాపుల వద్ద డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేసుకోవాలని ఆ షాపుల యజ మానులకు సూచించారు.

మురికి కాలువనుపరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

గ్రామస్తులతో కలిసి టీ తాగుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పి

లేపాక్షి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్ కుమార్‌లు ఆలయ అతిథి మర్యాదలతో ఆలయంలోకి వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు దేవాలయంలోని చవితి వినాయకుడు, ఏడు శిరస్సులు నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతా మండపంలోని లేపాక్షి డిజైన్లు, పంచలింగాలు, నాట్యమండపంలోని శిల్పాలు, పైకప్పుకు వేసిన తైలవర్ణ చిత్రాలు, వేలాడే స్తంభం చరిత్రను తెలుసు కున్నారు. అనంతరం వారు వీరభద్ర స్వామి, దుర్గాదేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ అతిథి మర్యాదలతో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. వీరి వెంట రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, తదితరులు ఉన్నారు.

ఎస్పి కుటుంబసభ్యులను సత్కరించిన దృశ్యం

పేదలకు విద్యా, వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం డిసెంబర్ 28 ప్రభాతవార్త

అర్హులైన పేద కుటుంబాలకు విద్య వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నాడు.. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 22వ విడత కింద మొత్తం 31 మంది లబ్ధిదారులకు 21 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్బన్ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పాడు. ఏడాదిన్నరలోనే 400 మందికి 4కోట్ల రూపాయల మేర సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిందన్నారు. ఇందులో మైనార్టీలకు అత్యధిక శాతం సాయం చేసినట్లు చెప్పాడు. నగర టిడిపి నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

చెక్కుల పంపిణీ అనంతరం లబ్ధిదారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి

మెడికల్ కాలేజీల పిపిపి విధానాన్ని విరమించుకోవాలి

- సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్

అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

పబ్లిక్ ప్రైవేట్ పార్టర్షిప్ (పిపిపి) పేరుతో రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే యోచనను విరమించుకోవాలని, పిపిపి విధానానికి స్వస్తి పలికి నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కె రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని నూతన వైద్య కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్టర్షిప్ (పిపిపి) విధానంలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యుత్సాహం చూపిస్తూ, మొండిగా వ్యవహరిస్తున్నారు. ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు అందరూ ముక్తకంఠంతో రాష్ట్ర ప్రభుత్వ పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. అదేవిధంగా మాజీ యూనియన్ హెల్త్ సెక్రటరీ సుజాత రావు హిందూ పత్రికలో రాసిన ఆర్టికల్ లో "మెడికల్ కాలేజీలో పిపిపి విధా నం వల్ల రోగులు ఇబ్బందులు పడటమే కాకుండా సామాన్య, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు నష్టపోతారని" చాలా స్పష్టంగా వివరించడం జరిగింది. నూతన మెడికల్ కాలేజీల ఏర్పాటు కోసం భూములు, భవనాల నిర్మాణం, వనరులు, మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పించింది. ప్రభుత్వ నిధులతో ఏర్పాటైన వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటుకు అప్పగించడంతోపాటు, రెండేళ్ల పాటు సిబ్బందికి జీతాలు చెల్లిం చేందుకు ప్రభుత్వం సిద్ధమవటం దుర్మార్గం. విద్యార్థులు నుండి ఫీజులు వసూలు చేసుకునేందుకు మాత్రం ప్రైవేటుకు అవకాశం కల్పించడం విచార కరం. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న పిపిపి విధానం ప్రభుత్వ ప్రజా ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దోచి పెట్టడమే. టెండర్లు వేసేందుకు కూడా ఎవరూ రాని పరిస్థితుల్లో, ఆప్ట ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మాత్రం టెండర్లు వేసేందుకు ముం దుకు వస్తున్నారని అవాస్తవాలు చెబుతున్నారు. నిన్న హైదరాబాదులో ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడుతూ పేద మధ్య తరగతి వర్గాలు ఉన్నత స్థితికి రావాలంటే విద్యని ఆయుధంగా చేసుకోవాలని సూచించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా వందలాది మందికి విద్యను అందించటం అభినందనీ యమే. కానీ ప్రభుత్వ రంగంలోని వాటిని ప్రైవేటుకు అప్పగించి, ట్రస్టు ద్వారా మాత్రం కొందరికి చదువులు చెప్పించి మిగిలిన వారిని గాలికి వదిలే యటం సబబే నా..? రాష్ట్రం లోని విద్యా వైద్య రంగాలను ప్రైవేటుకు అప్పగిస్తే పేద సామాన్య మధ్య తరగతి వర్గాలకు అవి అందుబాటులో ఎలా ఉంటాయి..? అని ప్రశ్నిస్తున్నాం. ఇప్పటికే ఏపీలో ప్రాథమిక, ఉన్నత విద్య, ఇంజనీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలు ప్రైవేటు శక్తుల చేతుల్లో కొనసాగుతున్నాయి. ఇప్పుడు మెడికల్ కాలేజీలు కూడా అప్పగించేందుకు సిద్ధమ య్యారు. రాష్ట్ర ప్రభుత్వ పిపిపి విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికైనా విజ్ఞత ప్రదర్శించి పిపిపి విధానాన్ని విరమించుకోవాలి. వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

మా కొడుకు ప్రాణాలు కాపాడారు

మిమ్మల్ని ఎప్పటికీ మరువలేం క్యాన్సర్ బాధిత బాలుని తండ్రి ఎమ్మెల్యే దగ్గుపాటి వద్ద ఉద్వేగం - 12ఏళ్ల బాలుడికి క్యాన్సర్..ఎల్ఓసి ద్వారా రూ.12 లక్షల సాయం బెంగళూరులో బాలుడి ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల ఎమ్మెల్యే సంతోషం

అనంతపురం డిసెంబర్ 28 ప్రభాతవార్త

నా కొడుకు ప్రాణాలు కాపాడారు..మిమ్మల్ని ఎప్పటికీ మరువలేనంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వద్ద ఆదివారం ఓ తండ్రి ఉద్వేగానికి గురయ్యాడు అనంతపురం నగరంలోని వేణుగోపాల్ నగర్ కు చెందిన కిరణ్ కుమార్ కుమారుడు 12 ఏళ్ల చిన్నికృష్ణ ఉదయ్ పవన్ కుమార్ బ్లడ్ క్యాన్సర్ బారిన పడ్డాడు. బెంగుళూరులోని శ్రీ శంకర క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా బాలుడికి చికిత్స అందిస్తున్న క్రమంలో ఆపరేషన్ కోసం భారీ స్థాయిలో ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. పేద కుటుంబం కావడంతో.. బాలుని తల్లిదండ్రులు ఎమ్మెల్యే దగ్గుపాటి వద్దకు వచ్చి తమ ఆవేదన చెప్పుకున్నారు. దీంతో ఎమ్మెల్యే మంత్రి నారా లోకేష్ సహకారంతో బాలుని ఆపరేషన్ కోసం 12 లక్షల రూ పాయలు ఎల్ఓసి ద్వారా అంద జేశారు. బాలుడికి ఇటీవల బెంగ ళూరు లో ఆపరేషన్ విజయవంతమైంది. బాలుడు సురక్షితంగా ఉన్న ట్లు వైద్యులు చెప్పడంతో ఆ చిన్నారి తండ్రి కిరణ్ కుమార్ ఇవాళ ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసా ద్‌ను టిడిపి కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. మీరే స్పందించక పోయి ఉంటే నా పరిస్థితి ఏమి అయి ఉండేదోనని దగ్గు పాటి వద్ద ఉద్వేగానికి గురయ్యారు. మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలే మన్నారు. బాలుడి ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల దగ్గు పాటి కూడా సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే బాలుని నేను కలుస్తానని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్న తనని కలవాలని సూచించారు.

ఎమ్మెల్యేని అభినందిస్తున్న బాలుని తండ్రి కిరణ్ కుమార్

డైవర్ట్ రాజకీయాల్లో భాగంగానే ప్లెక్సీల వివాదం

- నాడు టిడిపి ప్లెక్సీలకు చేసిన రక్త తర్పణం మీకు కనిపించడం లేదా

- మాజీ మంత్రి సాకే శైలజానాథ్

అనంతపురం సిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏ సమస్య వచ్చినా ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తోందని అందులో భాగంగానే జంతు బలులు, ప్లెక్సీల పేరిట రాద్ధాంతం చేస్తున్నారని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ విమర్శించారు. జిల్లా వైసిపికార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇటీవల వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగాపలు ప్రాంతాల్లో వైసిపి కార్యకర్తలు జగన్ ప్లెక్సీల వద్ద ప్లెక్సీలు బలి ఇచ్చారని యువకులపై కేసులు నమోదు చేయడమే కాకుండా వారిని హింసించి నడి రోడ్డుపై నడిపించడం పట్ల ఆయన మండి పడ్డారు. వారిని హింసించేంతగా వారు ఏం నేరం చేశారని వారు ప్రశ్నిం చారు. రాష్ట్రంలో పండగలు, జాతరలు, సంతోష కార్యక్రమాల సమయంలో జంతుబలులు ఇవ్వడం సాధారణమని, రాష్ట్రంలో ఏమైనాజంతు బలులు నిషేదించారా అని ఆయన ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు, బాలకృష్ణ ప్లెక్సీల వద్ద జంతు బలులు నిర్వహించి టిడిపి నేతలు ప్లెక్సీలకు పొట్టేళ్ల తలలను దండలుగా వేశారని మరి ఇప్పుడు వారిపై కూడా కేసులు నమోదు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు చట్టపరిధిలో పని చేయాలని రాజ్యాంగంపై ప్రమాణం చేసి మీరు విధులలో చేరారని గుర్తుంచుకోవాలన్నారు. టిడిపి నేతల మెప్పు పొందేందుకు వైసిపి నేతలపై అక్రమ కేసులు బనాయించి వేదిస్తే చట్టపరం గా తాము కూడా ముందుకు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్రఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ నాయక్, వైసిపి నేతలు రిత్విక్, హరికృష్ణ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

అభివృద్ధి నిరోధకులుగా మారుతున్న వైసిపి నేతలు

- పిపిపి విధానంపై వైసిపి అసత్య ఆరోపణలు - బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

అనంతపురం సిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి చూసిఓర్వలేక వైసిపినేతలు అనేక అడ్డంకులు సృష్టిస్తు, అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ విమర్శించారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులుతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే వైసిపి నేతలు దానిపై దుష్ప్రచారంచేస్తున్నారన్నారు. అనేక రాష్ట్రాలలో పిపిపి విధానంలోనే అనేక నిర్మ